

## అడగని కథ

ఏమా కథ అని యెవరూ అడగలేదు. అందుకని తనే చెప్పేసింది.

ఋణతిలకు డనేవాడు తన దగ్గిర డబ్బుని అంతా అప్పు అడుగుతారని భయపడి పెరట్లో గోతిలో దాచుకోగా, దానిని దొంగ లెత్తుకుపోగా, మర్నాడు వాడేడుస్తూ ఉండగా వాడిని క్రితంరోజునే అప్పడిగి లేదనిపించుకున్న అప్పన్న వచ్చి పక పక నవ్వి ఓరి నువ్వు నాకు నిన్న అప్పు ఇచ్చి ఉండినట్లయితే దొంగతనం జరిగినా నీ డబ్బంతా నేను అచ్చుకునే వాడినిగదా అని పకపక నవ్వి వెళ్ళిపోయెను, అని ఒక్కగుక్కలో కథ ముగించి అమ్మయ్య అయిపోయింది, అందా కుర్ర చీమ.